అన్నివర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



మక్తల్‌లో కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, చిత్రంలో జెడ్పీ చైర్‌పర్సన్ వనజమ్మ

మక్తల్/మాగనూర్: అన్నివర్గాల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మక్తల్ పట్టణంలో మంగళవారం జెడ్పీ చైర్‌పర్సన్ వనజమ్మతో కలిసి 151 మందికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను అమలుచేసి, అర్హులందరికీ అందేలా చూస్తామన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సువర్ణరాజు, మత్స్య సహకార సంఘం జిల్లా చైర్మన్ కోళ్ల వెంకటేష్, కౌన్సిలర్లు శంకరమ్మ, రవి కుమార్ పాల్గొన్నారు.

- ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తానని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మాగనూర్ మండలం ఓబ్లాపూర్‌లో చౌకధర దుకాణం సబ్ డిపోను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓబ్లాపూర్ గ్రామస్తులు అడవి సత్యారంలోని దుకాణం నుంచి రేషన్ సరుకులు తెచ్చుకునేవారని, వారి ఇబ్బందులను తీర్చేందుకు కలెక్టర్ సహకారంతో సబ్ డిపో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారాయణ, తహసీల్దార్ సతీష్‌కుమార్, జెడ్పీటీసీ వెంకటయ్య, ఎంపీపీ శ్యామలమ్మ, మాజీ సర్పంచ్ నారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, ఆర్ఐ శ్రీశైలం పాల్గొన్నారు.

నర్వ: మంగళవారం సాయంత్రం మండలంలోని రైతు వేదికలో నిర్వహించిన కల్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు 73మందికి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తూ ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు కుట్ర పన్నుతున్నారన్నారు. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ ఫలాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఎంపీపీ జయరాములుశెట్టి, తహసీల్దార్ మల్లారెడ్డి, పీసీసీ ఎన్ఆర్ఐ సెల్ కమిటీ సభ్యులు పోలీస్ చంద్రశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెన్నయ్యసాగర్, లక్ష్మణ్‌గౌడ్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వివేకవర్ధన్‌రెడ్డి, రవిసాగర్ పాల్గొన్నారు.

కృష్ణా: మండల కేంద్రంలో మంగళవారం కల్యాణ లక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీలను నెరవేరుస్తుందన్నారు. ప్రతి పేదవాడికి అండగా ఉండడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ దయాకర్‌రెడ్డి, ఎంపీడీఓ యశోద, రాజప్పగౌడ, ఆనంద్‌గౌడ్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు మండల స్థాయి సైన్స్ పోటీలు

కోస్గి: జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని బుధవారం మండల స్థాయి సైన్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ అంజిలీదేవి, నోడల్ అధికారి వార్ల మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం 2గంటలకు ఈ పోటీలు ఉంటాయన్నారు. 6 నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులు పోటీలో పాల్గొనవచ్చునన్నారు. చిత్ర లేఖనం, కవితలు, వక్తృత్వ, పాటల పోటీలు ఉంటాయన్నారు. ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు చొరవ తీసుకొని ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనేటట్లు చూడాలన్నారు.

ఘనంగా వీడ్కోలు..



ధన్వాడ: పోలీస్‌స్టేషన్ పరిధిలో పనిచేసిన బదిలీపై వెళ్లిన ఎస్ఐ రమేష్‌ను బుధవారం వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. వీడ్కోలు సమావేశంలో సీఐ రాజేందర్ పాల్గొని మాట్లాడారు.. ఎస్ఐగా పనిచేసి అందరి మన్నలు పొందిన ఎస్ఐ రమేష్ బదిలీపై వెళ్లడం ఒకవైపు బాధగా ఉన్న ఇంకోవైపు ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు తప్పవని అన్నారు. ఎంపీటీసీలు ఉమేష్, గోవర్ధన్‌గౌడ్, సింగిల్‌విండో అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి, సత్యనారాయణ, చంద్రశేఖర్, ఆనంద్‌గౌడ్, రాఘవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

మాగనూర్: మండలంలోని బుధవారం కల్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులు పంపిణీ చేయనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం మండలపరిషత్ కార్యాలయంలో ఉదయం 10గంటలకు చెక్కుల పంపిణీ ఉంటుందని, ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరవుతారని తెలిపారు.లబ్ధిదారులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కేసు నమోదు..

మరికల్: మండలంలోని కన్మనూర్‌కు చెందిన దొబ్బలి ఆంజమ్మకు చెందిన ఇంటర్ సర్టిఫికెట్లు బస్సులో మిస్సింగ్ కావడంతో మంగళవారం బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేశారు. ఈ నెల 2న హైదరాబాద్ నుంచి మరికల్‌కు వస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు సీట్లకోసం ప్రయాణికులతో గొడవ పెట్టుకోవడంతో భయపడి మధ్యలోనే బస్సుదిగి మరో బస్సులో మరికల్‌కు చేరుకున్నట్లు తెలిపారు. ఆ సమయంలో ఇంటర్‌కు చెందిన మార్కుల మెమో, ఇతర సర్టిఫికెట్లు మిస్సింగ్ అయినట్లు పోలీసులకు తెలిపారు. ఈ విషయంపై కేసునమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మురళి తెలిపారు.

సరాఫ్ కృష్ణ మృతిపై సంతాపం

ధన్వాడ: కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు సరాఫ్ కృష్ణ మృతి చెందడంపై మంగళవారం మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. బస్‌స్టాండ్ వద్ద ఆయన చిత్రపటాన్ని ఉంచి నివాళులర్పించారు. నర్సింహులు, రాంచంద్రయ్య, నారాయణ, నరేందర్‌గౌడ్, వెంకట్రాములు, నర్సింహులు, లక్ష్మణ్‌గౌడ్ ఉన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



కోస్గి: గుండుమాల్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం అభ్యాసన పుస్తకాలను పంపిణీ చేశారు. శిక్షణ ఫౌండేషన్ వారు అందజేసిన ఈ పుస్తకాలను పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం ప్రకాష్‌తో పాటు శిక్షణ కోఆర్డినేటర్ నరేందర్ పాల్గొని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ పుస్తకాలను వాడటం ద్వారా విద్యార్థుల్లో అంతర్గతంగా దాగి ఉన్న సృజనాత్మకత శక్తి వెలికి తీయబడి వాటిని అభివృద్ధి పరిచే విధంగా ఈ పుస్తకాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడాకారుడికి అభినందన

నారాయణపేట రూరల్: రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారుడిని డీఐఈఓ సుదర్శన్ రావు అభినందించారు. మంగళవారం ధన్వాడలో జరిగిన ఉమ్మడి జిల్లాస్థాయి రెజ్లింగ్ సెలక్షన్‌లో పట్టణంలోని శ్రీసాయి కళాశాలకు చెందిన బీ.మహేష్ ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ రామకృష్ణ తెలిపారు. వరంగల్‌లో బుధవారం జరిగే స్టేట్ లేవల్ పోటీలకు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఈసీ సభ్యులు విజయలక్ష్మి, కళాశాల యాజమాన్య సభ్యులు పాల్గొన్నారు.



నులిపురుగుల నివారణపై అవగాహన



మాట్లాడుతున్న సౌభాగ్యలక్ష్మి

నారాయణపేట రూరల్ : మండలంలోని కోటకొండ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో స్థానిక రైతువేదికలో నులిపురుగుల నివారణపై అవగాహన కల్పించారు. డీఎంహెచ్‌ఓ డాక్టర్ సౌభాగ్యలక్ష్మి హాజరై మాట్లాడుతూ.. ఈ నెల 12న జరుగుతుందని, మండలంలోని అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని 3 నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఆల్‌బెండాజోల్ టాబ్లెట్స్ అందించాలని సూచించారు. పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రతపై చైతన్య పరిచేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ నర్సింగ్ రావు, పీహెచ్‌సీ సిబ్బంది, అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ప్లంబర్స్ మండల యూనియన్ ఎన్నిక



ఎన్నికైన యూనియన్ నాయకులు

కోస్గి: భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న మండల పరిధిలోని ప్లంబర్స్ యూనియన్‌ను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు ఏర్పాటుచేసిన సమావేశంలో మండల కమిటీ అధ్యక్షుడిగా కుమ్మరి బాల్‌రాజ్, గౌరవ అధ్యక్షుడిగా షాయిన్, ఉపాధ్యక్షుడిగా వెంకటేష్, సలీం, ప్రధాన కార్యదర్శిగా తిమ్మారెడ్డి, కోశాధికారిగా జహంగీర్, ప్రచార కార్యదర్శిగా మోయిజ్‌తోపాటు పలువురిని సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన ప్లంబర్లు పాల్గొన్నారు.

నీటి సమస్యపై సమీక్ష



సమీక్షా సమావేశంలో పాల్గొన్న అధికారులు

కోస్గి: మున్సిపల్ పరిధిలో ఏర్పడిన తాగునీటి సమస్యపై మంగళవారం మున్సిపల్ అధికారులు, నీటి సరఫరా శాఖ అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లతో సమీక్ష సమావేశం ఏర్పాటుచేశారు. కమిషనర్ శశిధర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో రానున్న వేసవి కాలం నేపథ్యంలో తాగు నీటి సమస్య రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ప్రధాన రోడ్డు విస్తరణ సందర్భంగా నూతన మిషన్‌భగీరథ పైప్‌లైన్ ఏర్పాటుచేసినప్పటికి, రోడ్డు పనులు పూర్తి కాకపోవడంతో కొన్ని వార్డుల పరిధిలోని కాలనీలకు భగీరథ నీరు రావడం లేదని, పనులు పూర్తిచేసి పైప్‌లైన్‌ను పునరుద్ధరించి తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు సూచించారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ డీఈఈ ప్రశాంత్, ఏఈలు నరేష్, కార్తీక్‌తోపాటు ఆయా వార్డుల కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

బాలల సంరక్షణ మనందరి బాధ్యత



మాట్లాడుతున్న బాలల సంరక్షణ అధికారి

దామరగిద్ద: బాలల హక్కుల సంరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా వ్యవహరించాలని పీహెచ్‌సీ వైద్యాధికారి శివస్ఫూర్తి, బాలల సంరక్షణ అధికారి కరిష్మా అన్నారు. మంగళవారం మండలంలోని పీహెచ్‌సీలో ఆశవర్కర్లు, ఆరోగ్య సిబ్బందికి అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 18ఏళ్ల లోపు బాలబాలికల హక్కులను వినియోగించుకునేలా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. సంరక్షన రక్షణ అందించే బాధ్యత బాలల సంరక్షణ విభాగం తీసుకుంటుందన్నారు. చిన్నారుల దత్తత విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ శివస్ఫూర్తి, ఫార్మసిస్ట్ వెంకట్రామిరెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ బాల్‌రాజ్, ఏఎన్‌ఎంలు, స్టాఫ్‌నర్స్, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఐవీ, సుఖవ్యాధులపై అవగాహన



మాట్లాడుతున్న మండల వైద్యాధికారి శ్రీలత

మద్దూరు: స్థానిక పీహెచ్‌సీలో హెచ్‌ఐవీ, టీబీ, ఇతర సుఖవ్యాధులపై వైఆర్‌సీ కేర్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఆశవర్కర్లకు అవగాహన కల్పించారు. ఈ మేరకు.. డీఆర్‌పీ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. 18 ఏళ్ల నుంచి 60 ఏళ్లలోపు వారందరకు హెచ్‌ఐవీ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. హెచ్‌ఐవీ సోకినా వారిపై వివక్ష చూపొద్దన్నారు. సంస్థ వర్కింగ్ గ్రామాల్లోనే కాకుండా ఇతర గ్రామాల్లో ఎవరైనా హైచ్‌ఐవీ బాధితులు ఉంటే వారికి సరైన వైద్యం అందేలా చూస్తామన్నారు. ప్రభుత్వం తరుపున చేస్తున్న కార్యక్రమాలను వైద్యాధికారిణి శ్రీలత వివరించారు. కార్యక్రమంలో వైఆర్‌జీ సంస్థ ప్రతినిధులు కృష్ణ, చిన్నయ్య, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై ఫిర్యాదు



కోస్గిలో నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఊట్కూరులో..

కోస్గి: సీఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా మంగళవారం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ దిష్టి బొమ్మనుదహనం చేశారు. ఆయన మాటలను వెనక్కి తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ వార్ల విజయ్ కుమార్, మండల అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు బెజ్జు రాములు, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, కౌన్సిలర్లు గోవర్ధన్‌రెడ్డి, భానునాయక్, ఇద్రీస్, మాస్టర్ శ్రీనివాస్, నాయకులు అన్న కిష్టప్ప, గొరారం వెంకటయ్య, నర్సింహ, సురేష్, ఫెరోజ్ పాల్గొన్నారు.

ఊట్కూరు: సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మంగళవారం మండలంలోని కాంగ్రెస్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు ఎల్కోటి నారాయణరెడ్డి, వెంకటేష్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, రవికుమార్, లింగం, మోహన్‌రెడ్డి, అంజప్ప పాల్గొన్నారు.

మక్తల్: సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంపై మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్‌పై కేసు నమోదుచేయాలని కోరుతూ మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు రవికుమార్, లక్ష్మన బోయే వెంకటేష్, నాగేష్, సురేందర్ పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌కు ఓట్లు అడిగే అర్హత లేదు'



నారాయణపేట రూరల్: కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓట్లు అడిగే అర్హత లేదని బీజేపీ రాష్ట్ర నాయకులు నాగురావునామాజీ విమర్శించారు. జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సాధ్యంకాని హామీలను ఇచ్చిన కాంగ్రెస్ ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. కేంద్రం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి కూడా కాంగ్రెస్ మంత్రులు వ్యతిరేకంగా మాట్లాడటం వారి విజ్ఞతకు సరిపోదన్నారు. మోదీ ప్రభుత్వం ఇచ్చిన డబ్బులతోనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని, లేకపోతే పడకేయాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. అనంతరం రెండోసారి జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన శ్రీనివాసులును శాలువాతో సన్మానించారు. రఘురామయ్యగౌడ్, వెంకట్రాములు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయాలి



మక్తల్: ఈ నెల 16న నిర్వహించే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ గోవింద్‌రాజ్ కోరారు. మంగళవారం స్థానిక ఐకేపీ కార్యాలయంలో వీఓఏలు సమ్మెనోటీస్‌ను కార్యాలయ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీలు, ఆశాలకు రూ.26వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకే దేశ వ్యాప్తంగా సమ్మెను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు రాంరెడ్డి, రాము, లోకేష్, వసంత తదితరులు పాల్గొన్నారు.

మండల ఆర్యవైశ్య సంఘం ఎన్నిక

ధన్వాడ: మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా బారాయ్య, ప్రధాన కార్యదర్శిగా జయశంకర్, కోశాధికారిగా ఆంజనేయులు ఎకగ్రీవంగా ఎన్నికైయ్యారు. అలాగే మహిళ అధ్యక్షురాలిగా సుంకు భార్గవిని ఎన్నుకున్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన ఎన్నికలో విరిని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. నర్సింహులు, ఉమేష్, బద్రి నారాయణ, చంద్రశేఖర్, సాయిబాబా పాల్గొన్నారు.

11న టాలెంట్ టెస్ట్

మరికల్: పదోతరగతి విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకోవడం కోసం ఈ నెల 11న పూసల్‌పహాడ్ టాలెంట్ టెస్ట్‌ను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న నిర్వాహకులు శేర్ కృష్ణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి గాను నిర్వహిస్తున్న టాలెంట్‌టెస్ట్‌కు విద్యార్థులు ఈ నెల 7లోపు పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9440335344 సంప్రదించాలని కోరారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

మరికల్: మండలంలోని పెద్దచింతకుంటలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ ఘనంగా పోచమ్మ దేవతకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దబోనంతో అమ్మవారికి నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గ్రామస్తులకు అన్నదానం నిర్వహించారు.



పార్కులతో ఆహ్లాదకర వాతావరణం



పార్కును తనిఖీచేస్తున్న అదనపు కలెక్టర్

నారాయణపేట: ఆహ్లాదకరమైన వాతావరణం ప్రజల ఆరోగ్యానికి పార్కులు ఎంతగానో తోడ్పడతాయని అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆరో వార్డు బీసీ కాలనీలో రూ.3 కోట్ల నిధులుతో ఏర్పాటుచేసిన పార్కును వారు తనిఖీచేసి మాట్లాడారు.. పట్టణంలో పార్కుల ఏర్పాటుతో ప్రజలకు ఆరోగ్యం కలుగుతుందన్నారు. త్వరలో పార్క్ ప్రారంభానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అలాగే అన్ని గ్రామ పంచాయతీలలో ఈ నెల 7 నుంచి 14 వరకు నిర్వహించే ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో రోడ్లు డ్రెయినేజీ పరిశుభ్రత, చెత్త తొలగించుట, ఫాగింగ్ చేయుట, డ్రై డే తదితర కార్యక్రమాలు రోజువారి ప్రణాళిక బద్ధంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బేటీ బచావో.. బేటీ పడావోపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఊట్కూరు: మండలంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో మంగళవారం ఆశా డే సందర్భంగా బేటీ బచావో.. బేటీ పడావోపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా జెండర్ స్పెషలిస్ట్ నర్సింహ మాట్లాడుతూ.. బాల్య వివాహాలను అరికట్టాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. ఆడపిల్లలను విధిగా చదివించాలని, ఆడపిల్లల చదువుపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ భవానీ, డాక్టర్ సాయికుమార్, స్వప్న, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దాసరి కొండప్పకు సన్మానం



దామరగిద్దలో కొండప్పను సన్మానిస్తున్న ఆర్యవైశ్య మహాసభ నాయకులు

దామరగిద్ద: మండలంలోని మంగళవారం పద్మశ్రీ దాసరి కొండప్పను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు సుజెందర్‌శెట్టి, రాజకీయ కమిటీ జిల్లా చైర్మన్ రఘునాథ్ గుప్తా సన్మానించారు. అనంతరం 10వేలు నగదు పురస్కారం అందజేశారు. రాజకీయ కమిటీ జిల్లా చైర్మన్ రఘునాథ్‌గుప్తా, మాద్వారం రవి, గోనూరు రఘు, శేఖరయ్యశెట్టి, శ్రీనివాస్‌శెట్టి, మధుసూదన్‌శెట్టి పాల్గొన్నారు.

మద్దూరు: పద్మశ్రీ దాసరి కొండప్పను మంగళవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల 2002-03 పదోతరగతి బ్యాచ్ విద్యార్థులు బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో సన్మానించారు. అనంతరం రూ.5,101 అందజేశారు. అలాగే ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది శాలువాతో సన్మానించారు. పూర్వ విద్యార్థులు గోపాల్, కోఠి, రామకృష్ణ, శ్రీనివాస్, సత్తి, సిద్దు, వెంకటేష్, రమేష్, రాములు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ మురళి

మరికల్: రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా మండలంలోని మంగళవారం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మురళి మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, సీటు బెల్ట్, హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. అలాగే అతివేగం అనర్థాలకు దారి తీస్తుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపొద్దన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ఈ అంశాలను గుర్తుపెట్టుకోవాలని సూచించారు.

బీజేపీ 'గావ్ చలో అభియాన్'



చలో అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

నర్వ: బీజేపీ గావ్ చలో అభియాన్ కార్యక్రమాన్ని మండలంలో రెండు రోజులుగా ముమ్మరంగా చేపట్టింది. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలోని ఇంటి గోడలపై ముచ్చటగా మూడోసారి మోదీ రావాలని చిత్రీకరించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఇంటింటికీ మరుగుదొడ్డి, రేషన్ బియ్యం, సిలిండర్లు, అందించిందన్నారు. అన్నదాతలకు పీఎం కిసాన్, 80 లక్షల పీఎం గరీబ్ కల్యాణ్‌యోజనతో ఆసరా కల్పించిందన్నారు. మళ్లీ కేంద్రంలో బీజేపీకే పట్టం కట్టాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, నాయకులు పెద్దింటి ఆంజనేయులు, అయ్యన్న, వెంకట్‌రెడ్డి, వెంకటేష్, పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ..



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

నారాయణపేట రూరల్: తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన మినీ క్యాలెండర్‌ను మంగళవారం డీఐఈఓ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఇంటర్ విద్యాధికారి సుదర్శన్‌రావు మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు తగిన న్యాయం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేద్దామన్నారు. రాబోయే విద్యా సంవత్సరంలో ప్రైవేటుకు దీటుగా అడ్మిషన్లు వచ్చే విధంగా ప్రయత్నం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రవీందర్‌రెడ్డి, రాంరెడ్డి, రషీద్, కృష్ణ, భాస్కర్, సంధ్య, బాలరాజు, శ్రవణ్ పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

మాగనూర్: మండలంలోని వర్కూర్‌కు బస్సుసౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు. మండల కేంద్రం మీదుగా వర్కూర్, నేరడగం గ్రామాలను కలుపుకుంటు సంగంబండ మీదుగా మక్తల్‌కు బస్సుఏర్పాటు చేయాలి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బస్సుసౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.